# పాత్రికేయులకు తన వంతుగా..

- డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే వేడుకలు
- కొత్తగూడెం జనహిత ప్రాంగణంలో కేక్ కటింగ్
- జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణి

## సీనియర్ జర్నలిస్టులకు డా.గడల బాసట..



**శామ్, సెప్టెంబర్06(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ ఫ్యామిలీ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు కొత్తగూడెంలో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయులకు తన వంతుగా బాసటగా నిలిచారు. కొత్తగూడెం జనహిత కార్యాలయం నందు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జర్నలిస్ట్ డే సందర్భంగా డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్ట్, పాత్రికేయుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు అంజి, ట్రస్ట్ కోఆర్డినేటర్ జోగారావు మాట్లాడుతూ మొదటగా రిపోర్టర్స్ అందరికి జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు డా.జిఎస్ఆర్ ట్రస్ట్ చేసినటువంటి మెగా హెల్త్ క్యాంపులను, మెగా జాబ్ మేళాను, టీబి పెషేంట్‌లకు న్యూట్రిషన్ కిట్స్, వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణి, ఫ్రీజర్ బాక్స్, గడప గడపకు వైద్య సేవలు, సమ్మర్‌లో చలివేంద్రాల సేవలను, ట్రాక్టర్ ద్వారా మంచినీటి పంపిణి, ఆర్టీసీ ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ సేవలను, గ్రామీణ యువత ప్రోత్సాహక క్రీడలు, మతాలకు అతీతంగా బతుకమ్మ, సెమీ క్రిస్మస్, ఇఫ్తార్ విందు, సెల్ఫీ విత్ రంగోలి, నిరుద్యోగ యువతకు గ్రంథాలయంలో ఫ్రీ వైఫై, భోజన, టీ వసతుల ఏర్పాటుతో పాటు మహిళా శక్తి అవార్డు, యువశక్తి ప్రోగ్రాం, శ్రామిక శక్తి అవార్డ్స్, పరీక్షా కిట్స్ లతో పాటు పరీక్ష ప్యాడ్‌ల వంటి అనేక సేవా కార్యక్రమాలను ఎలక్ట్రానిక్ మీడియా, దిన పత్రికల ద్వారా ఇంత పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్లి డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ సేవలను ప్రజలందరికీ చేరవేసినందుకు పేరు పేరునా మీ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని, జర్నలిస్టులు ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి అనునిత్యం వాటి పరిష్కారానికి పోరాడే యోధుడని, అటువంటి వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గడల నరసింహారావు, పుదరి శామ్ కుమార్, మిట్టపల్లి కిరణ్, శర్వా అశోక్, ఆరెల్లి శ్రీను, మాలోతు శివ, బోడా హరి, ఎస్.సంపత్, నారాయణ, సాగర్, ఎస్.వి.ఎన్ ప్రసాద్, సామంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## అలుక్ హెూమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్06(కెరటం ప్రతినిధి)**

ప్రపంచ స్థాయి 'అలుక్ హెూమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాసెట్ ఫాసెడ్ కన్సల్టెన్సీ కి చెందిన నితిన్ భాటియా గచ్చిబౌలిలో బుధవారం ప్రారంభించారు. అల్యూమినియం కిటికీలు, తలుపులు ఇంకా డిజైన్లోనూ, ఇంజనీరింగ్లోనూ పంపిణీలోనూ గ్లోబల్ లీడర్ గా అలుక్ ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్లో లగ్జరీ, ప్రీమియం అల్యూమినియం కిటికీలు, తలుపులు కలవన్నారు. ఈ ప్రదర్శనలో సొగసైన, సమకాలీన టైంలెస్, క్లాసిక్ రకాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా అలుక్ గ్రూప్ ప్రెసిడెంట్ హెలెన్ రౌక్స్ మాట్లాడుతూ అలుక్ యాజమాన్యంలోని బ్రాండ్ కెల్లర్ మినిమల్ డోర్స్ భారతీయ మార్కెట్‌కు ఒక అద్భుతమైన ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ తలుపులు అంతర్గత, బాహ్య ప్రదేశాలను పునర్నిర్వచిస్తాయన్నారు. ఈ డిజైన్లు ఇంటికి మరింత అందాన్ని తెస్తాయన్నారు. ఇవి ఇంటి డిజైన్‌లో అధునాతనమైన కొత్త శకాన్ని తీసుకువస్తాయని తెలిపారు.

ఈ సందర్భంగా అలుక్ ఇండియా ఎండీ శుభేందు గంగూలీ మాట్లాడుతూ అలుక్ హెూమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో మరో ముఖ్యాంశం ఏమిటంటే.. అలుక్ యాజమాన్యంలోని బ్రాండ్ పల్లాజో పెర్గోలా సిస్టమ్‌ను పరిచయం చేయడం అన్నారు. ఈ వినూత్న వ్యవస్థ ఇండోర్, అవుట్‌డోర్ లివింగ్లో ఏకీకరణను అందిస్తుందన్నారు. ఇది ఇంటి యజమానుల విశ్రాంతి కోసం.. మంత్రముగ్ధమైన ప్రదేశాలను సృష్టించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అలుక్ గ్లోబల్ మార్కెటింగ్ హెడ్ బెనోయిట్ సిబెర్టిన్ బ్లాంక్ తదితరులు పాల్గొన్నారు.

**అలుక్ గురించి:**

అలుక్ ప్రపంచంలోని టాప్ ప్రీమియం అల్యూమినియం బిల్డింగ్ సిస్టమ్స్ కంపెనీలలో ఒకటి. ఐరోపా, అమెరికా, మధ్యప్రాచ్యం, చైనా, ఆగ్నేయాసియాలోని 12 దేశాలలో దాని ఆపరేషన్ విస్తరించి ఉంది. ఇది ప్రీమియం అల్యూమినియం ఫెనెస్ట్రేషన్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్రాండ్.



# కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం

## బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో బిసి డిక్లరేషన్ సభ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, సెప్టెంబర్06(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఇవ్వబోయే ప్రాధాన్యతపై సభ పెట్టి బీసీ డిక్లరేషన్ ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీసీల సమస్యలపై చర్చ జరిపి వాటిపై డిక్లరేషన్ సభ ద్వారా భరోసా కల్పించాలని బిసి డిక్లరేషన్ సభ నిర్వహిస్తున్న వేళ చైర్మన్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో గాంధీభవన్ లో బీసీ డిక్లరేషన్ సమావేశం నిర్వహించారు. డిక్లరేషన్ లో ప్రకటించాల్సిన అంశాలపై సూచనలు, సలహాలను ఇవ్వాలని ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు, డిక్లరేషన్ కమిటీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతు బిసి డిక్లరేషన్ సభలో బడుగు బలహీన వర్గాలైన బీసిలకు సంబంధించిన అందరికి చేయబోయే సంక్షేమాన్ని, వారికి అందిచబోయే అభివృద్ధి గురించి స్పష్టం చేయగలిగితే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో బిసిల కోసం ఎం చేసింది ఇప్పుడు ఎం చేయబోతుందో చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ లకు అసెంబ్లీ, పార్లమెంట్, రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చి రాజ్యాధికారం దక్కేలా చూడాలన్నారు. బీసీ లోని అన్ని కులాలకు చెందిన ప్రజలకు భరోసా కల్పించాలని, కుల జనగణన జరిపి వారికి సంక్షేమ పథకాల్లో సమాన వాటా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇరు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు కాంగ్రెస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను మార్పులు చేశారే తప్ప కొత్తగా ఏవి అందుబాటులో తీసుకురాలేదన్నారు. దళిత, గిరిజనుల కోసం ఏవైతే పథకాలు అందించనున్నారో అలానే బీసీల కోసం కూడా అమలు చేయగలిగితే కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతపై సిఫార్సులు చేయాలని కోరారు. గాంధీభవన్లో జరిగిన బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, కుమార్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు జకారం శేకర్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

